నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 27, మే 2024





## ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# యుద్ధం ఎవరికోసం?

- పచ్చన్న యుద్ధంలో ప్రశ్నార్థకమవుతున్న ఆదివాసీల మనుగడ
- అడుగు బయట వేయాలంటే భయపడుతున్న ఆదివాసీలు
- వరుస ఎన్కౌంటర్లతో దద్దరిల్లుతున్న దండకారణ్యం
- మేమెట్లా బతకాలంటున్న ఆదివాసీలు



చర్ల,సూర్య(మేజర్ న్యూస్)-ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామంటున్న మావోయిస్టులకు, పాలకుల పక్షాన తమ విధులు నిర్వర్తిస్తున్నామంటున్న భద్రతా బలగాలకు మధ్య జరిగే ప్రచ్చన్న యుద్ధంలో అధిక శాతం అమాయక ఆదివాసీలే బలవుతున్నారు. ఒకరిపై ఒకరు పైచేయి సాధించడానికి చేసే ప్రయత్నాల వల్ల దండకారణ్యంలో ఆదివాసీలు తమ గ్రామాలను దాటి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. మావోయిస్టుల ఏరివేతకు అడవుల్లో కూంబింగ్ చేసే పోలీసులే లక్ష్యంగా ఏర్పాటుచేసిన బూబీ ట్రాప్ లు, ల్యాండ్ మైన్లు, ఐఈడిల వల్ల పోలీసులు నష్టపోవడమేమోగానీ వాటిలో చిక్కుకొని అమాయక ఆదివాసీలతో పాటు, వారి పశు సంపద బలవుతున్నాయి.

2 లో..

# పచ్చనోట్లకు జై కొడుతున్నపట్టభద్రులు...

- ఎమ్మెల్సీ ఓటు కు వేయి అందిస్తున్న ప్రధాన పార్టీ



2 లో..

# గంజాయితో పట్టుబడితే కఠిన చర్యలు

- అశ్వరావుపేట,భద్రాచలం,అశ్వాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి స్వాధీనం
- రూ.2,58,48,500/- విలువ గల 1035 కేజిల గంజాయిని పట్టుకున్న పోలీసులు
- గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికడుతున్న జిల్లా పోలీసులు





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ,సూర్య ( మేజర్ న్యూస్ )- గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 27, మే 2024

# ఈ యుద్ధం ఎవరికోసం?

మరోపక్క మావోయిస్టుల జాడలను తెలుసుకోవడానికి భద్రతా బలగాలు డ్రోన్ లను ఉపయోగిస్తూ బాంబు దాడులు కూడా చేస్తున్నారని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. ఇందులో ఏది జరిగినా నష్టం మాత్రం ఆదివాసీలకేననే మాట యదార్థం. గత కొద్ది నెలలుగా దండకారణ్యం వరుస ఎన్కౌంటర్లతో అట్టుడుతోంది. ఇప్పటివరకు భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 100 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. కాగా మృతి చెందిన వారిలో మావోయిస్టు దళ సభ్యులతో పాటు అమాయక ఆదివాసీలు కూడా ఉన్నారని మావోయిస్టు పార్టీ విడుదల చేసిన లేఖల ద్వారా తెలియపరిచారు. వీరిరువురి ఆరోపణల ప్రకారం చూస్తే రెండు వర్గాల మధ్య జరుగుతున్న యుద్ధంలో బలైపోతున్నది మాత్రం ఆదివాసీలే అనే మాట అంగీకరించక తప్పదు. పచ్చని అడవి తల్లి ఒడిలో ప్రశాంతంగా జీవనం గడిపే ఆదివాసీలు ఇప్పుడు ప్రతిక్షణం భయం గుప్పెట్లో బతుకుతున్నారు. వారికి జీవనాధారమైన పోడు వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణకు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే ఎక్కడ అడుగు వేస్తే ఏ ల్యాండ్ మైన్ పేలుతుందోనని, ఏం బూబీ ట్రాప్ లో చిక్కుబడతామోని, కనీసం ఇంట్లో ప్రశాంతంగా ఉందామంటే వైమానిక దాడులకు బలవుతామేమోననే ఆందోళనల నడుమ క్షణమొక యుగంగా బతికీడుస్తున్నారు. గత రెండు సంవత్సరాలలో తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని అటవీ గ్రామాలైన బత్తినపల్లి, ఎర్రంపాడు, చెన్నాపురం, చతిస్గడ్ రాష్ట్రంలోని భీమారం తదితర గ్రామాలలో పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్లు, బూబీ ట్రాప్ ల వల్ల ఆదివాసీలు, వారి పశు సంపద తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. ఈ సంఘటనలను చూస్తుంటే ఈ యుద్ధం ఎవరికోసం అనే ప్రశ్న కలుగక మానదు. అడవి తల్లి ఒడిలో ప్రశాంతంగా జీవనం గడిపే తమకు ప్రతినిత్యం ఏదో ఒక పని కోసం అడవికి వెళ్లక తప్పదని అలా వెళ్ళినప్పుడు ప్రాణాలు పణంగా పెట్టే పరిస్థితులు నెలకొన్నాయని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూబింగ్ చేసే పోలీసులకు తారసపడితే శల్య పరీక్షలు తప్పవు. ప్రజల కోసం ప్రజల పక్షాన పాలకులతో చేసే యుద్ధంలో ప్రజలే బలవడం ఎంతవరకూ సబబో ఇరు వర్గాలు ఆలోచించుకోవాలని ఆదివాసీలు కోరుతున్నారు.

## ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల .





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య ( మేజర్ న్యూస్ )- వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం ( డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను , పంపిణీ కేంద్రంలో ఏర్పాటులను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పరికరాలు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను, వాటికి అమర్చిన ట్రాకింగ్ పరికరాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. బ్యాలెట్ పెట్టెలా రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని తెలిపారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కూడా ఇక్కడే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 252 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, సోమవారం జరిగే శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ లో 100% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం తాసిల్దార్, పుల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్, అంజద్ పాషా, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్, ఎన్ ఐ సి, సుశీల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చనోట్లకు జై కొడుతున్నపట్టభద్రులు...

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-పట్టభద్రుల ఎన్నికల్లో రంగం లోకి పచ్చ నోట్లు దిగాయి. హోరాహోరీగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మారడంతో గెలుపు కోసం అర్రులు చాస్తున్న రెండు ప్రధాన రాజకీయ పార్టీలు కరెన్సీ నోట్ల పంపిణీ చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అధికారం, అర్థబలం కలిగిన ఒక పార్టీ తరపున పట్ట బద్రులకు ఒక్కో ఓటుకు వేయి రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా 5గురు 10 మంది పట్ట బద్రులను ప్రభావితం చేసే వారికి రెండు మూడు వేల రూపాయల చొప్పున ముట్ట చెపుతూ ఆకట్టు కుంటుంది. ఎమ్మెల్సీ గా బరి లోకి దింపిన అభ్యర్థి పై అనూహ్యంగా వ్యతిరేకత వున్నట్లు గుర్తించిన సదరు పార్టీ, తొలుత రూ 500 ఇవ్వాలని భావించి నప్పటికీ పరిస్థితి గ్రహించి రూ. వెయ్యి ఇవ్వాలని నిర్ణయించుకొని ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. పోలింగ్ కు రెండు రోజుల ముందే చేపట్టిన డబ్బుల పంపిణీ ఆదివారం రాత్రి వరకు పూర్తి చేయాలన్న సంకల్పంతో ఆ పార్టీ నేతలు వార్డుల వారీగా, గ్రామాల వారీగా ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్సి స్థానాన్ని గెలిచి తీరాలన్న రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో వ్యూహాత్మకంగా డబ్బుల పంపకం చేపట్టినట్లు ప్రచారం ఇల్లందులో సాగుతుంది. లోక్ సభ ఎన్నికల్లో మహ బూబాబాద్ ఎంపీ పరిది లో పొరుగున వున్న నియోజక వర్గాల్లో ఒక్కో ఓటుకు 300 ల చొప్పున పంపిణీ చేశారు కానీ ఇల్లందు నియోజకవర్గములో కేవలం రూ 200 మాత్రమే ఓటర్లకు ఇవ్వడం తో ఓటర్లు గుర్రుగా ఉన్నారు. కాగా గెలువు పై విశ్వాసము లేని మరొక పార్టీ కేవలం రూ 100 రూపాయలు పంపిణీ చేసింది. ఈ పరిణామాల తో పట్టభద్రులు ఎమ్మెల్సి ఎన్నికల్లో డబ్బులు ఇవ్వాల్సిందేనని డీ మండ్ చేస్తున్నట్లు తెలిసింది.

## తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకుడు కక్కిరాల రమేష్ ప్రచారం



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- ఉమ్మడి వరంగల్, నల్లగొండ ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ మండలాల బూత్ కమిటీ ఇన్చార్జ్ కక్కిరాల రమేష్ శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పట్టభద్రులకు తెలియజేస్తూ బ్యాలెట్ పేపర్ లోని రెండవ క్రమసంఖ్యలో మొదటి ప్రాధాన్యత ఓటును సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తమ అమూల్యమైన ఓటును వేసి పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికై అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

## గంజాయితో పట్టుబడితే కఠిన చర్యలు - ఎస్పీ రోహిత్ రాజు

ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని అశ్వరావుపేట, భద్రాచలం, అశ్వాపురం మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు .భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనవరం రోడ్డులో ఆర్ టి ఏ ఆఫీస్ ఎదురుగా భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా రెండు వాహనాలలో తరలిస్తున్న 427 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీనివిలువసుమారుగా రూ. 1,06,58,000/- ఉంటుంది. ఇట్టిగంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మోతుగూడెం, సుకుమామిడి నుండి ఏడుగురు వ్యక్తులు రెండు వాహనాల్లో ఫ్లైఉడ్ షీట్స్ మాటున హైదరాబాద్ మూసాపేటకు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారన్నారు. అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం రోడ్డులోని సాయిబాబా టెంపుల్ వద్ద ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక బొలెరో వ్యాన్ లో నలుగురు వ్యక్తులు పనసకాయల లోడులా భావించే విధంగా వెనుక భాగంలో 359కేజీల గంజాయిని దాచిపెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దారకొండ, అల్లూరిసీతారామరాజు జిల్లా నుండి హైదరాబాద్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ. 89,83,000/- ఉంటుంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వద్ద ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు నుండి ప్రత్యేకంగా ఒక ప్రైవేట్ బస్సులో వెనుక లగేజీ క్యాబిన్ లోపల భాగంలో కట్ చేసి, బస్సు లోపల సీట్ల క్రింద భాగాన్ని అరల వలే కట్ చేసి 249 కేజిల గంజాయిని అమర్చి హైదరాబాద్ నకు తరలిస్తుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ. 62,07,500/- ఉంటుందని అన్నారు .ఈ మూడు స్టేషన్ల పరిధిలో జరిగిన తనిఖీల్లో సుమారుగా రూ. 2,58,48,500/- (రెండు కోట్ల యాభై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందలు) విలువ గల 1035 కేజిల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహానాలను సీజ్ చేసి రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపటం జరిగిందన్నారు .



సూర్య
www.suryaa.com
సోమవారం 27, మే 2024

# కనకదుర్గమ్మ గుడికి కేజీ బంగారాన్ని వితరణ చేసిన గారపాటి దంపతులు..





## –భక్తులందరూ స్వర్ణ గర్భగుడికి సహకరించాలని వేడుకోలు...

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుచుకునే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి మండలపల్లి గ్రామానికి చెందిన ఫీడ్ దా నీడ్ చైర్మన్, ప్రజలకు ఆపద కలిగిన వెంటనే అక్కున చేర్చుకునే ఆదర్శ దంపతులు, గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు 70 లక్షల రూపాయల విలువ చేసే కేజీ బంగారాన్ని దైవ సూక్తులను భక్తులకు విన్నవించే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి చేతులు మీదుగా అమ్మవారి ఆలయానికి బహుమానంగా అందజేశారు ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవలో అలసట లేని గారపాటి అనురాధ దేవి మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి గర్భగుడిని స్వర్ణ తాపడం చేయనున్నారని అనగా అమ్మవారి గర్భగుడిని స్వర్ణ శోభగా తీర్చిదిద్దే క్రమంలో ఆలయ కమిటీ నిర్ణయం మేరకు తమ వంతు బాధ్యతగా అమ్మవారికి కేజీ బంగారాన్ని వితరణ చేసామని ఈ దిశలోనే అమ్మవారి భక్తులందరూ ఎవరికి తోచినంత వారు స్వర్ణాన్ని వితరణ చేసి అమ్మవారి కరుణాకటాక్షాలకు చేరువ అవ్వాలని గారపాటి అనురాధ దేవి కోరారు ప్రజా సేవకు తపించే.. ప్రజా శ్రేయస్సు కొరకు సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకుంటూ స్వరణాన్ని అమ్మవారికి వితరణ చేసినట్లు వారు తెలిపారు.

# మండలంలో జరిగిన శుభకార్యాలలో పాల్గొన్న జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మైనారిటీ నాయకుడు, స్వర్గీయ మహమ్మద్ అబ్దుల్ కబీర్ సోదరుడి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ క్రమంలోనే పట్వారి గూడెం గ్రామంలో పూసపాటి రమేష్ రోజా దంపతుల కుమార్తె కుమారుడి ఓణీల పంచల వేడుకలు లో పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు అనంతరం స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో జరిగిన పాత్రికేయుడు ఉమాకాంత్ (ప్రజా పక్షం ) కుమారుడు జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# లైటింగ్ పనులను పరిశీలించిన ఎంఎల్ఏ కోరం

ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక 16 వ వార్డు సాయిబాబా టెంపుల్ దగ్గర నుండి బై పాస్ రోడ్ వరకు జరుగుతున్న లైటింగ్ అనులను ఈ కార్యక్రమంలో శనివారం రాత్రి ఎంఎల్ఏ కోరం కనకయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబమూర్తి,సూర్యం, చిల్ల శ్రీను, వైస్ ఎం పిపి మండల రాము, జీవీ భద్రం, ఉల్లి%శీ%గా సతీష్ , తాటి బిక్షం ,గిన్నారపు రవి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో మూడు పాడి గేదెలు మృతి



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో శుక్రవారం మూడు పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాయి. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన ఎస్కె కైరుల్లాకు చెందిన రెండు పాడి గేదలు, సయ్యద్ కరీం కు చెందిన పాడి గేదె కలిసి మేతకు వెళ్లాయి. మేత మేసే క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయి ఉన్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెల విలువ సుమారు రూ రెండు లక్షల వరకు ఉంటాయని బాధిత రైతులు కైరుల్లా, కరీం ను తెలిపారు, విద్యుత్ షాక్ తో మృతి చెందిన పాడి గేదే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# పెట్రోల్ బంక్ లో తప్పనిసరిగా రీడింగ్ చూసుకోవాలి-కె.మనోహర్ (జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి)

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్):వాహన వినియోగదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకునేటప్పుడు తప్పనిసరిగా మీటర్ రీడింగ్ జీరో ఉన్నదా లేదా పరిశీలించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కె.మనోహర్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ లో గల శ్రీనివాస్ ఫిల్లింగ్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకునేటప్పుడు మీటర్ జీరో ఉన్నదా లేదా అన్నది సమగ్రంగా పరిశీలన చేయాలని తెలిపారు. ఆదివారం ఒక వాహనదారుడికి రీడింగ్ జీరో చేయకుండా పెట్రోల్ పోసినందున తక్కువ వచ్చినట్లు ఫిర్యాదు వచ్చిందని, తనిఖీ చేసి పరిశీలించామని ఆయన పేర్కొన్నారు. పరిశీలనలో పెట్రోల్, డీజిల్ సక్రమంగానే జరుగుతున్నట్లు తేలిందని అన్నారు. కేవలం పెట్రోల్ పోసేటప్పుడు మీటర్ జీరో చేయకపోవడం వల్ల వినియోగదారునికి తక్కువ పెట్రోల్ వచ్చిందని, అందువల్ల కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# గిరిజన పల్లెలను ఆరోగ్యవంతమైన పల్లెలుగా తీర్చిదిద్దాలి

## – భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్...



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– ఏజన్సీ మారుమూల ఆదివాసి గిరిజన పల్లెలను ఆరోగ్యవంతమైన పల్లెలుగా తీర్చిదిద్దాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి గిరిజన ప్రజలకు సలహాలు, సూచనలు అందించి ఆరోగ్య వంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యతగా పనిచేయాలని సంబంధిత వైద్య అధికారులకు ఆదేశించారు.ఆదివాసి గిరిజన కుటుంబాలలో పెద్ద ,వారినుండి చిన్న పిల్లల వరకు ఎవరికైనా షుగరు, బీపీ ఉన్నట్లయితే ఆశ వర్కర్, ఏఎన్ఎం సహాయంతో వారి పేర్లు నమోదు చేయించుకుని ప్రభుత్వం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పంపిణీ చేసే మందులను క్రమం తప్పకుండా వేసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.జ్వరం వస్తే వైద్య సిబ్బంది వద్ద రక్త పరీక్ష చేయించుకుని వైద్యుల సలహా మేరకు మలేరియా ఇతరత్రా జబ్బులకు ప్రభుత్వం అందించు మందులను తప్పనిసరిగా వినియోగించుకోవాలని వైద్య సిబ్బంది ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్ మిగతా జబ్బుల కోసం ఈ సంజీవని ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ల సలహా మేరకు మందులు వాడాలని ఆయన సూచించారు. గిరిజన కుటుంబాలలోని సభ్యులకు నాలుగు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం ఛాతిలో నొప్పి, తరచుగా జ్వరం వస్తున్నట్లయితే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వం అందించే పూర్తి చికిత్స పొందాలని,మరల స్ఫూటమి పరీక్ష చేసి క్షయ వ్యాధిలేదని నిర్ధారణ జరిగిన తర్వాత మందులు ఆపివేయాలని, క్షయ లక్షణాలున్న చిన్నపిల్లలు వెంటనే వైద్యులను సంప్రదించి మందులు వాడాలని తెలిపారు.ప్రజలకు ఒంటిపై రాగి రంగు మచ్చలు ఉన్నట్లయితే వైద్యులకు సంప్రదించి లెప్రసిపరీక్ష నిర్ధారణచేసుకోవాలని , అటువంటివారు ప్రభుత్వం అందించే ఉచిత మందులు తప్పనిసరిగా వాడి వ్యాధిని నిర్మూలించుకోవాలని ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

## –తెలంగాణ జన సమితి పిలుపు.

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–వరంగల్, నల్గొండ ,ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీజేఎస్ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్ననీ గెలిపించాలని భద్రాచలంలో జరిగిన సమావేశంలో విద్యావంతులను మేధావులను కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పన సిద్దులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం మాట్లాడుతూ ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విభజన సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కేంద్ర బిజెపి గాని,రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అమలు అమలు చేయకపోగా తెలంగాణ ప్రజా జీవితాలతో ఆటలాడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రశ్నలేని జగత్తు ప్రశ్నార్ధకంబు అని గుర్తించి ఈ పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ప్రజా విధ్వంస పాలనను అడుగడుగునా నిలదీస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ తన ప్రాణాలను కూడా లెక్క చేయక వందల కేసులకు, ఎన్నో అరెస్టులకు, పాలక పార్టీ పెట్టి ఇబ్బందులకు తట్టుకొని నిరుద్యోగుల పక్షాన, ప్రజా, ఉద్యోగ, యువజన వ్యతిరేక విధానాలపై పదునైన విమర్శలు చేస్తూ నిలబడి కలబడిన తీన్మార్ మల్లన్నను గెలిపించుకొని ప్రజా గొంతుగా శాసనమండలిలో ఎమ్మెల్సీగా పంపించాలని విద్యావంతులను మేధావులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో . జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి. కొత్తగూడెం అశ్వాపురం నా బూర్గంపాడు మండలాల అధ్యక్షులు క్రాంతి కుమార్ ప్రభాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రాష్ట్ర యువజన నాయకులు వల్లాల భరత్, అఖిల్, యాకూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.



# పోచారంలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**- గ్రామీణ వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకున్న ప్రజలు**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక గ్రామీణ వైద్యులు అఖిల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పోచారం గ్రామపంచాయతీ లో స్థానిక గ్రామీణ వైద్యులు అఖిల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఖమ్మం, హైదరాబాద్ లకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు ఫయాజ్ షేక్ , సుబుర్ షాహిరోజ్, మహమ్మద్ షోయబ్ ఖాన్, శ్రావణ్ రెడ్డి, భాను చంద్రలు రోగులను పరీక్షించారు. కిడ్నీ ,టీబీ, ట్రాన్స్ ప్లాంటేషన్, జనరల్ మెడిసిన్, పిల్లల వైద్య నిపుణులకు చెందిన ఆయా డాక్టర్లు శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు మాత్రలు పంపిణీ చేశారు. ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి పోచారం గ్రామపంచాయతీ నుండి కాకుండా పరిసర గ్రామ పంచాయతీల నుండి రోగులు భారీ సంఖ్యలో తరలివచ్చి చికిత్సలు తీసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం సూచనలు, సలహాలు చేశారు. చికిత్స కోసం వచ్చిన రోగుల సందేహాలను నివృత్తి చేస్తూ ఆరోగ్య జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు.శిబిరానికి వచ్చిన రోగులతో ప్రాంగణమంతా నిండి పోయింది.

# మావోయిస్టుల చర్యల వల్ల ఆదివాసీలకు నష్టం-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చేస్తున్న అటవీక చర్యల వల్ల అమాయక ఆదివాసి ప్రజల ఆస్తులు,ప్రాణాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మావోయిస్టులు దురాలోచనతో ఏర్పాటు చేస్తున్న బూబీ ట్రాప్స్,ఐఈడీల వలన అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలే ఎక్కువగా నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో పూసుగుప్ప అటవీ ప్రాంతంలో మావోయిస్టులో అమర్చిన బూబీ ట్రాప్స్ వల్ల మూడు ఆవులు,రెండు కుక్కలు మరణించాయన్నారు. చతిస్ ఘడ్ రాష్ట్రం భీమారం సమీప అటవీ ప్రాంతంలో బూబీ ట్రాప్స్ వల్ల ఇతరు ఆదివాసి మహిళలకు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయి ప్రాణాపాయ స్థితిలో పడి,సరైన వైద్యం అందించడంతో బతికి బయటపడ్డారన్నారు. పూసుగుప్ప గ్రామంలో రహదారికి అడ్డంగా చెట్లను నరికి పడవేయడం అటవీక చర్య అని మండిపడ్డారు.ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు విద్య, వైద్యం,రహదారుల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తుంటే మరోవైపు మావోయిస్టులు తమ మిలీషియాను ఉపయోగించుకొని దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. భవిష్యత్తు కోసం,అభివృద్ధి కోసం మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరారు. మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు భద్రాద్రి జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తుందని, ఈ కార్యక్రమంలో జనవరి నెల నుండి ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. అజ్ఞాతంలో ఉండి సాధించేది ఏమీ లేదని ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని భయాందోళనల మధ్య బతికే కంటే లొంగిపోయి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు అందేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.

# అసత్య, నిరాధార ప్రకటనలు మానుకోవాలి

**-ఏఎస్పికి వినతి పత్రంఅందజేసిన భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజీ కరెస్పాండెంట్**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– మారుతి పారామెడికల్ అకాడమీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మేనేజ్మెంట్ వారు భద్రాచలం అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారిని కలిసి పగిడిపల్లి కారుణ్య మరణం గురించి అసత్య, నిరాధార ప్రకటనలు వస్తున్నాయని వాటిని నియంత్రించవలెనని భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఎస్.ఎల్ కాంతారావు ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ వారు వినతి పత్రం అందజేశారు.భద్రాచలం పట్టణంలోని మారుతి పారామెడికల్ అకాడమీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్లో చదువుతున్న పగిడిపల్లి కారుణ్య తీవ్ర గాయాలతో మే 23, 2024న సాయంత్రం గం.7.00లకు మృతి చెందినది. ఆమెకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోని ఇన్సెన్సివ్ కేర్(ఐసియు)లో అనుభవజ్ఞులైన సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించగా, పరిస్థితి విషమించి వైద్యులు ఆమెను కాపాడలేక పోయారు. ఆమె మృతిలో కాలేజ్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యం లేదని తెలియజేస్తున్నాము. మారుతి పారామెడికల్ అకాడమీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థిని పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుని అత్యవసర చికిత్స అందించడం జరిగిందని బీఎస్సీ నర్సింగు ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని (అమ్మాయి) కారుణ్య క్రింద పడిపోవడం వలన చనిపోయిందని, కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం లేదని సిద్దిక్ నగర్ వైరా మండలానికి చెందిన విద్యార్థిని కారుణ్య తల్లిదండ్రులు గురుమూర్తి–సునీత అధికారులకు తెలిపారు. పత్రికా ప్రకటన సైతం విడుదల చేశారు.ప్రస్తుతం కేసు పోలీస్ డిపార్టుమెంట్ వారు అన్ని కోణాల నుండి విచారిస్తున్నందున... సరైన ధృవీకరణ లేకుండా, కొన్ని సోషల్ ఆర్గనైజేషన్లు విద్యార్థిని మరణానికి సంబంధించి విస్తృతంగా నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి. కళాశాల వద్దకు వెళ్ళిన ఛైర్మన్ డా.ఎస్.ఎల్. కాంతారావు పై మే 24,2024న భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ కాలేజీ నందు 18 సంవత్సరాల నుండి సుమారు 1500మంది విద్యార్థులు నర్సింగ్ విద్యనభ్యసించి ప్రభుత్వ, ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులు హైదరాబాద్ , విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. దాదాపు 90శాతం విద్యార్థులు గతేడాది ఉత్తీర్ణత సాధించారు. ఈ విషయంలో కొన్ని సంఘాల ప్రవర్తన ఉద్దేశ పూర్వకంగా కాలేజ్ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉంది. వీరు చేస్తున్న అసత్య, నిరాధార ఆరోపణలతో ఇటు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. కారుణ్య మరణంపై అసత్యమైన , తప్పుడు ఆరోపణలు, నివేదికలను ప్రసారం చేయకుండా నియంత్రించాలని భద్రాచలం ఏ ఎస్ పి వారిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు మీడియాకు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు సెక్రటరీ, కరస్పాండెంట్, డా.బి. సుబ్బరాజు ఛైర్మన్, పాకాల దుర్గా ప్రసాద్, డా.ఎం.రామకృష్ణ, డా. ఎం.వి.కోటిరెడ్డి, వై.సూర్యనారాయణ, డా. జేవివి సుదర్శనావు, డా.వి.జయభారతి, డా.ఎ.మోహన్రావు, డా.పి.రాజశేఖర్, ఎస్ఎన్వి రామారావు, డా. సీతారామరాజు, చారుగుళ్ళ శ్రీనివాస్, పి. రమేష్, డా. పుల్లయ్య, చావా లక్ష్మీనారాయణ, అడుసుమల్లి జగదీష్, డా.సి. రాజేంద్ర ప్రసాద్, డా. రమేష్ చంద్ర, డా. సురేష్ కుమార్, డా. పవన్ రెడ్డి, డా. గీతా పావని, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం

**– తహశీల్దార్ బి సంధ్యారాణి**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–నేడు జరగబోయే పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు చంద్రుగొండ తహశీల్దార్ బి సంధ్యారాణి తెలిపారు.ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 789 ఓట్లు ఉన్నాయని. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీరు, టాయిలెట్లు, టెంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సెక్టోరియల్ అధికారి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో అక్రమ బదిలీలను నిలిపివేయాలి

**-ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య..**

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) – మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం ఇష్టారీతిన బదిలీలు చేస్తూ కార్మికులను ఇబ్బంది లకు గురి చేస్తుందని దీనివలన కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. బదిలీల లో పారదర్శకత పాటించకుండా కేవలం కొందరికి ప్రయోజనం కల్పించడం కొరకే ఈ బదిలీలు చేస్తున్నారని అన్నారు.క్రమశిక్షణతో పనిచేస్తున్న కార్మికులకు ఇటువంటి బదిలీలు మనస్థాపాన్ని, ఆందోళనలు కలగజేస్తాయని అన్నారు.సెక్షన్లలో పనిచేస్తున్న వారికి వర్కింగ్ ప్లేస్లు మారుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అందరినీ ఒకేలా చూడాల్సిన యజమాన్యం పక్షపాతంగా చూడడం సరి కాదని అన్నారు.కార్మికుల బదిలీలకు అడ్డు రాణి ఎలక్షన్ కోడ్ వారి సమస్యల పరిష్కారానికి ఎలక్షన్ కోడ్ అంటూ అడ్డు చెప్పడం కార్మిక క్షేత్రంలో అశాంతిని నెలకొల్పడం అవుతుందని అన్నారు.సింగరేణిలోనే అత్యధిక ఉత్పత్తి ఉత్పాదనలతో ముందుకెళ్తున్న మణుగూరు ఏరియా ఇలాంటి సంఘటనల వలన వెనుకబడే ప్రమాదం ఉందని దానికి కార్మికులను బాధ్యులను చేయడం సరి కాదని అన్నారు. ఏరియాలో కొందరు అధికారులు నియమా నిబంధనలు పక్కకు పెట్టి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వారి పద్ధతి మార్చుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు జాయింట్ సెక్రటరీ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ సంబారు శ్రీనివాసరావు,గోలి గంగాధర్ రావు,అబ్దుల్ సుభాని,ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, ఫిట్ సెక్రటరీలు గుండ్లపల్లి శరత్,గద్దం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ





**ప్రారంభించిన టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ**

**జనరల్ బోగీలు పెంచాలనే కరపత్రాలు ఆవిష్కరణ**

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ మే 26

జర్నలిస్టులకు ప్రముఖ హోమియో వైద్యులు పరికిపండ్ల అశోక్ ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజె(ఐజెయు) ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ప్రారంభించారు. అనంతరం రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జర్నలిస్టు సోదరులకు ఈ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్‌గా తాను జనం కోసం జనరల్ బోగీలు కావాలన్న డిమాండ్‌తో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టులకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, జర్నలిస్టు నాయకులు, పసుపులేటి సత్యనారాయణ, మేడి రమేష్,కళ్యాణ్, మధులత తదితరులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలన



ఖమ్మం,సూర్య బ్యూరో వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ సిబ్బంది, ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రితో వారి వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, సోమవారం నాటి పోలింగ్ ప్రక్రియ కు చేపడుతున్న ఏర్పాట్లను నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఇడిఎం దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి





## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో) ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికను పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, ఆదివారం రాత్రి పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని, సోమవారం నాటి పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 7.30 గంటల కల్లా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జంబో బాక్సుల సీలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. జంబో బాక్సు ఖాళీగా ఉన్నట్లు చూపించి, అడ్రస్ ట్యాగ్ చేయాలని, బాక్స్ మూతపెట్టి 2 తాళాలు వేసి, స్టిక్కర్ చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు ఉంటే, 2 ఓటింగ్ కాంపార్టుమెంట్ లు ఏర్పాటుచేసుకోవాలని ఆయన తెలిపారు. బాక్సుల సీలింగ్ పై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఓటు సీక్రెసి కి విఘాతం కల్గకూడదని ఆయన తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల నిర్వహణ కావున, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్ ని ఫ్రిస్కింగ్ చేసి, తనిఖీల పిదప అనుమతించాలని ఆయన అన్నారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలు 40 లోకేషన్లలో ఏర్పాటుచేశామన్నారు. 50676 మంది పురుష, 33199 మంది మహిళా, 4 గురు ట్రాన్సజెండర్లు, మొత్తం 83879 మంది





పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. రిజర్వ్ తో కలుపుకుని 129 బ్యాలెట్ బాక్సులు ఎన్నికలకు సిద్ధం చేసినట్లు, 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపివోలు పోలింగ్ విధులకు నియమించినట్లు, 15 సెక్టార్ల ఏర్పాటుచేసి, 15 మంది సెక్టార్ అధికారులు నియామకం చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ పిదప ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు వస్తాయని, అక్కడి నుండి కౌంటింగ్ కొరకు నల్గొండకు ఆర్టీసీ డిజిటి వాహనాల్లో ఎస్కార్ట్ పోలీస్ బందోబస్తు తో చేరుకుంటాయని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఈ దారిలో ప్రయాణం బురద మయం,ప్రాణాంతకం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ దారిలో ప్రయాణం బురద మయం,ప్రాణాంతకంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.సింగరేణి ఎఫెక్ట్ తో ఇప్పటికే సగం జీవితం సంకనాకి పోయిందని,ఈ దారిలో ప్రయాణంతో పూర్తి జీవితం పోతుందని మండి పడుతున్నారు. మండల పరిధిలోని కిష్టారం ఓసి పరిసర ప్రాంతంలో హైవే రోడ్డుపై ప్రయాణం ప్రాణాల మీదకు వస్తుందని. కిష్టారం ఓసి నుండి జె.వి.ఆర్ ఓసి కి బొగ్గు రవాణా చేసే క్రమంలో అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్లకు కనీసం పట్టాలు కట్టకుండా బొగ్గు రవాణా చేపడుతుండటంతో బొగ్గు పెల్లలు మీద పడటమే కాకుండా ,దుమారం కళ్ళలో పడుతుందని ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించటం లేదని వాపోతున్నారు. ఆదివారం లంకపల్లి గ్రామానికి చెందిన కిషోర్ కుటుంబంతో కలిసి సత్తుపల్లి నుండి స్వగ్రామానికి వెళుతుండగా కొత్తగూడెం నుండి సింగరేణి కార్మికులను చేరవేసే బస్సు అతివేగంగా,అజాగ్రత్తగా నడపటంతో రోడ్డుపై బురదపై వాహనం నడుపుతున్న వ్యక్తిపై పడటంతో వాహనం అదుపుతప్పిందని , హెల్మెట్ ఉండడంతో తమకు ప్రాణాపాయం తప్పిందని లేకపోతే తన పరిస్థితి ఏమై ఉండేదని కిషోర్ ఆవేదన వ్యక్తం చేశాడు. సింగరేణి యాజమాన్యం బొగ్గు వెలికితీతపై దృష్టి పెడుతూ, ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిని సైతం సింగరేణి మెయిన్ దారిగా వాడుతున్నారని, కనీస జాగ్రత్తలు పాటించకుండా హైవే రోడ్డుపై బొగ్గు రవాణా జరుపుతున్నారని, సింగరేణి యాజమాన్యం స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు ప్ూ ర్తి చే శా ర ు . తి ర ు మ ల ా య ు పా లె ం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 388 , 389 రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాని కి అన్ని రకాల పోలింగ్ సామాగ్రి తో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు.పోలింగ్ కేంద్రాలలో కి వచ్చిన ప్రభుత్వ ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు ఓటర్లు క్యూ పద్ధతి లో వెళ్లేందుకు మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు క్షేత్రస్థాయిలో వసతులు పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం , వసతులు ఏర్పాటు చేశారు . ఎన్నికల సమయంలో పోలింగ్ కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు . ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ పీవీ రామకృష్ణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత రిటర్నింగ్ అధికారి లు, ఎఈ ఆర్ ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గొడన్స్‌కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

# పెద్దమునగాలలో బీరప్ప పండుగ...





కొణిజర్ల,సూర్య( మేజర్ న్యూస్)...కురుమలు కులదైవమైన బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం గంగా దేవి పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.నేడు నిర్వహించే కల్యాణానికి కురుమలు కుల ఆచారం ప్రకారం ముందుగా తలంబ్రాలు కుల పెద్ద దాడే.శ్రీను ఇంటి వద్ద బ్రహ్మ మూర్తులను తలుచుకొని బియ్యాన్ని కొలపట్టడం జరిగింది.పవిత్రజలాలలో( చెరువులో)దాచిన చతకోటి లింగమూర్తులను తెచ్చే%శీ%దుకు జల్దీ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2గంటల తరువాత ఏర్పాటు చేశారు.జిల్లా వ్యాప్తంగా వచ్చిన సుమారు 5వేల మంది కులబంధువుల మధ్య జల్దీ జాతర కార్యక్రమ కమనియంగా సాగింది.ఒగ్గు కళాకారులు, బీర్ల గొల్ల మధ్య ఆటపాటల,నృత్యాలతో డప్పు డొల్ల మధ్య సాగిన ఈ జాతరలో ప్రశాంతంగా సాగి చెరువు వద్దకు చేరుకొని గమమ్మ తల్లికి పసుపు బండారం తో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గంగా తల్లికి బలిదానం చేసి లింగమూర్తులను గ్రామంలో వాడవాడన దర్శనమిస్తూ ప్రతికుటుంబానికి దర్శనమిస్తారు.నేడు జరుగు బీరప్ప స్వామి కామరా కల్యాణానికి కమిటీ సభ్యులు,కుల పెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు.తివచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.ద

# బౌద్ధక్షేత్రాల పై ప్రభుత్వాలకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం

**నేలకొండపల్లి కేంద్రంలో కనీసం తాగునీరు కూడ లేవు**
**పూర్వీకులు సంపదను సంరక్షించుకోవాలి**
**బౌద్ధ భిక్షువు సద్దా రఖ్కితా**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
బౌద్ధక్షేత్రాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని బౌద్ధభిక్షువు సద్దా రఖ్కితా అన్నారు.మండల కేంద్రం లోని బౌద్ధక్షేత్రం ను ఆదివారం సందర్శించారు. బౌద్ధపూర్ణిమ వారోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బౌద్ధక్షేత్రాల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు.అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు.బౌద్ధక్షేత్రాలను ఆదాయ వనరులు గా చూస్తున్నారని అన్నారు. ఆధ్యాత్మిక పర్యాటక - కేంద్రాలు గా అభివృద్ధి చెందితే పర్యాటకులు గణనీయంగా పెరుగుతారని అన్నారు.స్థానిక బౌదక్షేత్రం వద్ద కనీసం తాగటానికిమంచినీరు కూడా లేని దుస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుద్ధ వనం కేంద్రంగా డెవలప్ చేయాలని డిమాండ్ చేశారు.పూర్వికులు మనకు అందించిన సంపదను సంరక్షించుకోవాలని సూచించారు. అభివృద్ధిలో బౌద్ధ భిక్షకులను భాగస్వాములు చేయాలని కోరారు. బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చారిత్రక సంపద పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని అన్నారు. భూమిలో ఉన్న నిక్షేపాలను వెలికి తీసి మ్యూజియంగా ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలోనే బౌద్ధ క్షేత్రం వద్ద ధ్యాన యోగ కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్దేల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "పెళ్లిరోజు" పురస్కరించుకొని చీరలు పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరాలయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ టవర్స్ నందు జరిగిన కార్యక్రమంలో మన పరిసరాలను శుభ్రపరిచేటువంటి మున్సిపాలిటీ కార్మికులకు, మహిళలకు క్లబ్ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల పెళ్లిరోజును పురస్కరించుకొని చీరలు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు, సంక శ్రీనివాసరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల మిట్టపల్లి దిలీప్ భవ్య, కిరణ్ మహిళలు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.







# పట్టభద్రుల ఎన్నిక కు... పకడ్బందీ ఏర్పాట్లు....!

## జడ్పీ సీఈవో కేంద్రాల పరిశీలన

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖమ్మం-వరంగల్- నల్లగొండ శాసనమండలి ఉప ఎన్నిక ను నిర్వహించేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నారు. లోక్సభ ఎన్నికలతో పోల్చుకుంటే ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు చాలా తక్కువగా ఉంటాయి. కేంద్రాలను జడ్పీ సీఈవో వినోద్ సందర్శించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాలలో అధికారులు పోలింగ్ కు తగిన ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలను ఆదివారం జిల్లా పరిషత్ సీఈవో వినోద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎన్నికలు పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపలి ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ,పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మండుటెండల్లో పండు ముసలమ్మ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





చారెడు పొట్ట కోసం మండుటెండలో పండు ముసలి పడరాని పాట్లు పడుతోంది. ఈ పండు ముసలమ్మ అంతిమ దశలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశం లేకపోవడం విచారకరం. పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన ముసలమ్మకు ఇంటివద్ద ఓ నూరేళ్ల వృద్ధ భర్త ఉన్నట్లు చెబుతోంది. తమ పోషణ కోసం పని చేయక తప్పదంటుంది. పాత ప్లాస్టిక్ సామాన్లు ఏరుకోవడం కోసం తాను చిన్నమ్మ గూడెం నుంచి పెనుబల్లి మండలం వీ.ఎం. బంజర్ వచ్చినట్లు వెల్లడించింది. ఓ పాత చీపురు కట్టకున్న 25 గ్రాముల బరువు ఉండే ఇనప చుట్టను తొలగించుటకు పదే పదే బండకేసి బాదుదూ కష్ట పడుతుంది. మండుటెండల్లో కాటికి కాలు చాపుకున్న వయసులో ఆసరా లేని వృద్ధులు పొట్టకూటి కోసం పెనుగులాడటం బాధాకరమైన దృశ్యం. తమకు సొంత ఇల్లు కూడా లేదని, చిన్నమ్మ గూడెంలో కాల్వొడ్డున గుడిసెలో ఉంటున్నట్లు ఆమె తెలిపింది. ఇలాంటి వృద్ధులకు స్వచ్ఛంద సంస్థలు, మానవతా వాదులు స్పందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే దంపతులకు తిరుపతి దేవస్థానం లడ్డు, ప్రసాదం ,స్వామివారి చిత్రపటం అందజేత



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే 26 : మండల పరిధి పెద్దకోరుకోండి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు , గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బరిలో ఉన్న విషయం పాఠకులకు విదితమే.తన ప్రత్యర్థి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య కంటే సు23 వేల ఓట్ల పై చిలుకు మెజారిటీతో విజయం సాధించిన విషయం కూడా పాఠకులకు విధితమే, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయాన్ని సాధిస్తే పెద్దకొరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మచ్చా వెంకటేశ్వరరావు , తన సతీమణి నాగమణి లు ఇరువురు ఆంధ్రప్రదేశ్లో గల అత్యున్నత దేవస్థానము అయినటువంటి తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ,వారు మొక్కును చెల్లించుకుని ఆ స్వామి తీర్థ ప్రసాదాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అక్కడ కొనుగోలు చేసి, సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్ నివాస గృహంలో, ఆదివారం వారు మట్టా దంపతులకు స్వామి వారి లడ్డూ, ప్రసాదములు, స్వామి వారి చిత్ర పటాన్ని వారికి అందజేశారు. అనంతరం మట్టా రాగమయి, దయానంద్ దంపతులు వారిని అభినందించారు .ఈ కార్యక్రమంలో పెద్దకొరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మర్శకట్ల బాలరాజు, మచ్చా వెంకటేశ్వరరావు, నాగమణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.వెంకటరెడ్డి అందులో బాగంగా, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు గెలవాలి అని తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మొక్కుగా ఇటీవల తిరుపతిలో మొక్కు తీర్చుకొని ఈ రోజు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారి నివాసంలో ఎమ్మెల్యే దపంతులకు తిరుపతి లడ్డు ప్రసాదం మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క చిత్రపటాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్శకట్ల బాలశౌరి గారు,వేమిరెడ్డి వెంకటరెడ్డి గారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్ట భద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ కి ఎన్నికల అధికారులు పెనుబల్లి మండల కేంద్రంలో అన్ని రకాల ఏర్పాట్ల పూర్తి చేసి పోలింగ్ బూతులను సిద్ధం చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలంలో నేడు 2,451 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కుని వినియోగించు కొనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఎన్నికల అధికారి తహసీల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి, ఓటర్లలకు త్రాగు నీరు, కూలర్లు, ఇతర సౌకర్యాలు కలించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇటువంటి అవమాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా వీఎం బంజర్ ఎస్సై కె. వెంకటేష్ కేంద్రాలను పరిశీలించి పోలీసు సిబ్బందికి భద్రతపరమైన సూచనలను జారీ చేశారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పరామర్శ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి మే 26)మండల కేంద్రంలోని ఇటివల మృతి చెందిన కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం పరామర్శించారు.ఇటివల ఆనారోగ్యంతో సీపీఎం సీనియర్ నాయకులు చీమలదారి సత్యం సతీమణి సీతమ్మ మృతి చెందారు. ఆమె చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పెద్దమ్మగద్ద ప్రాంతంలో మృతి చెందిన మాజీ ఉపసర్పంచ్ పెద్దమ్మ బాబు కుటుంబాన్ని, అంబేద్కర్‌నగర్‌లోని ఆదెర్ల పేరయ్య కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, నాయకులు హన్మకొండ రమేష్, జడల వెంకటేశ్వర్లు, ఎస్‌కె.గౌసుద్దీన్, డొంకెన రవీందర్, తాతా వెంకటేశ్వర్లు, అడపా పుల్లారావు, గడ్డం వెంకటేశ్వర్లు, పాపారావు, దారావత్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

**– నకిలీ విత్తనాలు కొని మోసపోకండి ఏ.ఈ.ఓ సాయి వాసంతి**

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని సదాశివుని పేట గ్రామంలోని రైతులకు వ్యవసాయ శాఖాదికారిణి వాసంతి ఆద్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతన్న తీరా పంట చేతికందే సమయంలో విత్తనాల వల్లన నష్టపోతే ఆ భాధ వర్ణించలేనదన్నారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిబ ఆధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని,అనంతరం బ్యాగులు,బిల్లులు భద్రపరచుకోవాలన్నారు.మంచి విత్తనాలతో వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని సాయి వాసంతి అన్నారు.అనంతరం గ్రామంలో నకిలీ విత్తనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ కృష్ణ, ఆళ్ల నాగయ్య, జక్కం వెంకన్న, వినుకొండ మారేషు ,ఆళ్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి మే 26)మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం తెలిపారు. కారేపల్లి జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ,సీఈసీ, హెచ్ఈసీ, వృత్తి విద్యా కోర్సులైన ఎంఈటీ(రోబోటిక్ కంప్యూటర్ పోగ్రామింగ్, హౌస్ వైరింగ్, పిడ్జ్,ఎసీ మెకానిక్), అకౌంట్ అండ్ టాక్సేషన్, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘ అనుభవం గల్గిన లెక్చరర్స్‌తో బోధన, ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంటర్‌తో పాటు ఎఫ్‌సెట్, నీట్ శిక్షణతో పాటు మెటీరియల్ అందిస్తున్నామన్నారు. ప్రయివేటుకు ధీటుగా బోధన పలితాలు సాధిస్తున్న కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమైనాయన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని కోరారు.

## సింగరేణి మండల కేంద్రములో పట్టభద్రుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే 26)మండల కేంద్రంలోని పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.పట్టభద్రుల ఎన్నికలకు మూడు పోలింగ్ బూత్‌లు అధికారులు ఏర్పాటు చేశారు.గతంలో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఉండగా వెయ్యి ఓట్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ఎన్నికల కమీషన్ నిర్ణయించటంతో ఈ సారి అదనంగా మూడో బూత్‌ను ఏర్పాటు చేశారు. మండలంలో 2732 ఓట్లకు మూడు పోలింగ్ బూత్‌లను అధికారులు సిద్ధం చేశారు.

### పునీత అన్నమ్మ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ఖమ్మం మేత్రాసనం లోని ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం విచారణలో పునీత అన్నమ్మ పేర నిర్మించిన నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం ఈనెల 28 నిర్వహిస్తున్నట్లు అయ్యవారిగూడెం విచారణ గురువులు సూరేపల్లి ఐజాక్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఐజాక్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయాన్ని ప్రతిష్టించడానికి హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంతోని,ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్,ఏలూరు పిఠాధిపతులు మరియు విశాఖ అగ్ర పీఠ అపోస్తలి పాలనధికారి పొలిమేర జయరావు,వరంగల్ పీఠాధిపతులు ఉడుముల బాల,నల్లగొండ పీఠాధిపతులు మహా ఘనత వహించిన కరణం ధమన్, ఖమ్మం విశ్రాంత పీఠాధిపతులు మహా ఘనత వహించిన మైపన్ పాల్ పునీత అన్నమ్మ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి రానున్నారని తెలిపారు.ఈ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవమునకు విచ్చేయుచున్నటువంటి పీఠాధిపతులకు బైక్ ర్యాలీ,మేళ తాళాలతో, కోలాట బృందంతో ,గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులందరూ నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి నూతన దేవాలయంలో ప్రార్ధనలు చేసుకొని దేవుని ఆశీస్సులు,పునీత అన్నమ్మ దీవెనలు పొందుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి,చిలకమ్మ దంపతులు,వెన్నపూస లక్ష్మారెడ్డి వెంకట నరసమ్మ దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సిస్టర్స్, సంఘ పెద్దలు,దళ సభ్యులు,రక్షణ గిరి యూత్,సంఘస్తులు విచారణ గురువులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

మధిర,సూర్య మేజర్ న్యూస్:మధిర పట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం సమత దంపతుల కుమార్తె సత్యహన్సు నూతన వస్త్ర అలంకరణ వేడుక ఆదివారం జరిగే ఈ వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు కాంగ్రెస్ నాయకులు. ఈ క్రమంలో మాజీ జెడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చావా వేణు, దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ, పట్టణ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యబాబు,కర్నాటి రామారావు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, నిడమానూరు వంశీకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, పట్టణ కౌన్సిలర్ మొండితోక సుధాకర్ ,మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, ఆవుల కిరణ్ కుమార్, కర్లపూడి వాసు ,చెరుకూరి నాగార్జున ,కోట డేవిడ్, మోదుగు బాబు, గడ్డం ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు





# ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకం



ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 26:** ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో లెక్కింపు సిబ్బందికి ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, లెక్కింపు సిబ్బందికి విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న జరిగే లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలో ఓట్ల లెక్కింపుకు 8 హాళ్లు సిద్ధం చేసినట్లు, ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక హాల్ చొప్పున 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 హాళ్ళు, పోస్టల్ బ్యాలెట్ కొరకు లెక్కింపు కొరకు ఒక హాల్ ఏర్పాట్లు చేశామన్నారు. ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటుచేసినట్లు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది సరైన అవగాహనతో సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, కౌంటింగ్ ప్రతిదశలోను అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కంట్రోల్ యూనిట్ ట్యాగ్ లు పరిశీలించుకోవాలని, ఫారం17-సి లో ఓట్లు, కంట్రోల్ యూనిట్ లో ఓట్లను సరిచూసుకోవాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో టోటల్, రిజల్ట్ బటన్ లు మాత్రమే వాడాలని, ఏ ఒక్క కంట్రోల్ యూనిట్ లో మెమోరి డిలీట్ చేయడానికి వీలులేదని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలో ఓట్ల లెక్కింపుపై కలెక్టర్ వివరించారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే విధానాన్ని ఆయన వివరించారు. కౌంటింగ్ హాల్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకో వాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రో ఇన్చార్జిల పాత్ర కీలక మన్నారు. డేటాను సరైన విధంగా పట్టిక రూపంలో పొందుపర చడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.



ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా రౌండ్ల వారీ ఫలితాలు వెల్లడించాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది విధులు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్లు, ఇవిఎం ఓట్ల లెక్కించే విధానం, టేబుళ్ల ఏర్పాటు, చెల్లని ఓట్లు, చెల్లినవి గుర్తించడం, వాటిని వేరు చేయడం, ఫలితాల నివేదిక సిద్ధం చేయడం, బోర్డుపై వెల్లడించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం, తిరిగి ఇవిఎం లను సీల్ చేయడం, స్ట్రాంగ్ రూంకి తరలించడం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ నోడల్ అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రిడ్జ్ లో స్టోరేజ్ చేసిన 12 కేజీల చికెన్

**మ్యాన్ ఫ్యాక్చరింగ్ గడువు లేని పసుపు,నూడిల్స్.**
**పలు రెస్టారెంట్లను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం.**



**ఖమ్మం సూర్య బ్యూరో మే 26:** ఖమ్మం నగరంలోని న్యూ బస్టాండ్ కు వెళ్లే మార్గంలో ఉన్న రెస్టిన్ రెస్టారెంట్ లో ఫ్రిడ్జ్ లో 12 కేజీల చికెన్ పీసులు స్టోరేజ్, బ్రాండెడ్ కానీ వంటలో వాడే పసుపు,మ్యాన్ ఫ్యాక్చరింగ్ గడువు లేని 4 కేజీల నూడిల్స్ ను ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించి...12 కేజీల చికెన్ కబబ్స్ ను రెస్టారెంట్ ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో వ ఁ డ వే శా ం ఁ ు . ( ప ఁ జా ఁ ో గ్యా న్ని పట్టించుకోకుండా...రెస్టారెంట్ల ఓనర్లు సేల్స్ పై పెట్టిన దృష్టి, కస్టమర్ల ఆరోగ్యం ను ఏమాత్రం పట్టించుకోకుండా యథేచ్ఛగా పుట్టగొడుగుల్లా అపరిశుభ్రతతో కూడిన రెస్టారెంట్లను నిర్వహిస్తున్నారు.అలాంటి రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ స్టేట్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీమ్ కంట్రోలర్ ఆఫీసర్ జ్యోతిర్మయి,ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కిరణ్ కుమార్,మరో ఇద్దరు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు స్వాతి,నీలిమా తో కలిసి ఆదివారం పలు రెస్టారెంట్లను తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా శ్రీశ్రీశ్రీ రెస్టారెంట్,హావేలి వెస్ట్ సైడ్స్ రెస్టారెంట్లను తనిఖీ చేశారు.తొలుత శ్రీశ్రీశ్రీ లో కిచెన్ లో ఉన్న పరిశుభ్రత పట్ల జ్యోతిర్మయి అసంతృప్తి వ్యక్తం చేశారు. వంటల్లో వాడే ఆయిల్ శాతం 15 కంటే అధికంగా 20 శాతం పైబడిన ఆయిల్ వాడకం ను గుర్తించారు.ఆయిల్ ను పారబోయాలని సూచన చేశారు. ఎలుకలు, పంది కొక్కులు, బొద్దింకలు కిచన్ లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెస్టారెంట్ లో పనిచేసే వర్కర్స్ కు ప్రతి ఆరు నెలలకోసారి ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ ను తీసుకోవాలని చెప్పారు.కిచెన్ దగ్గర కూడా లైసెన్స్ ను అంటించాలని కోరారు.వెజిటబుల్స్ నిల్వ లేకుండా ఫ్రెష్ వి వాడాలని సూచన చేశారు.ఫ్రిడ్జ్ లో ప్లాస్టిక్ బకెట్ లో దమ్ బిర్యానికి వేసే చికెన్ పీసులు,కలిపిన పిండిని ప్లాస్టిక్ కవర్ లో పెట్టి స్టోర్ చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్లాస్టిక్





బకెట్ లో స్టోరేజ్ చేసిన చికెన్ ను,పిండి ని వాడకుండా బయట పడవేయించారు. కిచెన్ లో బూజు ను దులిపివేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు.కిచెన్ లో వాడే ఆహారపదార్థాల స్టోర్ ను జ్యోతిర్మయి పరిశీలించారు.స్టోర్ లో జీరా,జీడిపప్పు,పిండి వంటి బ్రాండెడ్ కానీ వస్తువులను గుర్తించి సీజ్ చేశారు.ఫుడ్ సేఫ్టీ 18 రకాల నిబంధనల ను తప్పనిసరిగా పాటించాలని.లేనిచో యూనిట్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు. వంటకు వినియోగించే ఆహార వస్తు సమాగ్రీ పైన లేబుల్స్,బ్యాచ్ నెంబర్ లేకపోతే భారీ జరిమానతో పాటుగా జైల్ శిక్ష ఉంటోందని ఆమె హెచ్చరించారు.ఆహార వస్తువుల స్టోరేజ్ కు వినియోగించే ఫ్రిడ్జ్ టెంపరేచర్ మైనస్ 80 డిగ్రీస్ లో ఉండాలని చెప్పారు.అనంతరం హావేలి వెస్ట్ సైడ్స్ రెస్టారెంట్ లో తనిఖీ చేశారు. తనిఖీలో వంటకు వాడే కాలం చెల్లిన 11 రకాల వస్తువులను గుర్తించారు.ఆయా రెస్టారెంట్ ఓనర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు జ్యోతిర్మయి తెలిపారు.ఈ తనిఖీలో సబార్డినేటర్లు లతీఫ్,దస్తగిరి,విజయ్ పాల్గొన్నారు.

# పామాయిల్ సాగు పై అవగాహన సదస్సు





సూర్యప్రతిని ఖమ్మం రఘునాధపాలెం మండలం బాలపేట గ్రామంలో ఆదివారం గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో పామాయిల్ రైతుల అవగాహన సదస్సు జరిగింది ఇందులో పాల్గొన్న రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడుతూ గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడమే నా రాజకీయ లక్ష్యం,నేను ఏ ప్రభుత్వంలో ఉన్నా రైతాంగం కోసం పనిచేసా,పామాయిల్ సాగుతో రైతాంగం రాజుగా మార్చాలనేదే నా తపన నాడు పూజ్యులు ఎన్టీఆర్ పామాయిల్ తొలి మొక్క నాటారు తక్కువ పెట్టుబడి తో దీర్ఘకాలిక లాభాలు పామాయిల్ సాగుతోనే రైతులకు డ్రిఫ్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తాం,ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ కే పామాయిల్ హబ్ గా మారనుంది,బిజేపి ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం వల్ల పామాయిల్ గెలలు ధరలు తగ్గాయి మన దేశం పామాయిల్ దిగుమతులు విలువ ప్రతి ఏడాది లక్ష కోట్ల వరకు దిగుమతులు పామాయిల్ సాగులో అంతర పంటగా కోకో,వక్క,జాజికాయ సాగుతో రైతాంగం కు అదనపు లాభాలు,తెలంగాణ పామాయిల్ సాగులో ఆంధ్ర ప్రదేశ్ ను మించి సాగుకు అవకాశాలు ఉన్నాయి.





# మారుతీ కళాశాల యాజమాన్యానికి మావోయిస్టుల హెచ్చరిక


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే ఏఎస్ఆర్)

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–నర్సింగ్ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య మృతికి పూర్తి బాధ్యత మారుతి నర్సింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు దేనని, కారుణ్య మృతి పై న్యాయ విచారణ జరిపించి నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట సోషల్ మీడియా వేదికగా ఆదివారం లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో భద్రాచలం ఏజెన్సీలో నర్సింగ్ విద్య పేరుతో పేదల జీవితాలతో ఆడుకుంటున్న మారుతి నర్సింగ్ కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఈ కాలేజీలో గతంలో కూడా చత్తీస్గఢ్ కి చెందిన విద్యార్థి, మహబూబాబాద్ కు చెందిన విద్యార్థి అనుమానాస్పదంగా చనిపోయారని ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరో విద్యార్థుల మరణాలకు మారుతి కాలేజ్ కారణమవుతున్నదని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తూ అధికారులను ప్రభుత్వాలను మేనేజ్ చేస్తూ నర్సింగ్ విద్య పేరుతో వ్యాపారం చేస్తున్నా, యాజమాన్యంపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యమని అన్నారు. విద్యార్థినులు ఫీజులు కట్టినా కట్టలేదని మళ్లీ వారి నుండి డబ్బులు ఆశించడంతో కొందరు విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని అన్నారు. మారుతి కాలేజీలో జరుగుతున్న వ్యవహారం పట్ల పూర్తిస్థాయి న్యాయ విచారణ జరపాలని అధిక ఫీజులు వసూలు చేస్తూ పేదల రక్తం తాగుతున్న డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న నర్సింగ్ కాలేజీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఐదు నుండి పదివేలు అదనంగా చెల్లించాల్సిందేనని యాజమాన్యం విద్యార్థులను పీడిస్తున్నదని ఆరోపించారు. కాలేజీలో సరైన వసతులు లేవని గతంలో పలుమార్లు ప్రజాసంఘాలు, కుల సంఘాలు రాజకీయ పార్టీలు ఆందోళన చేపట్టినప్పటికీ ఆరోపణలను కొట్టి పడేస్తూ సామ దాన భేధ దండోపాయాలతో మేనేజ్మెంట్ వారు తప్పించుకుంటున్నారని అన్నారు. స్పెషల్ ఫీజ్, లేట్ ఫీజ్, ఆన్లైన్ ఫ్లీజ్ అనే పలు రకాల ఫీజుల పేర్లు చెప్పి పేద విద్యార్థుల వద్ద డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. ఫీజు కట్టే స్తోమత లేని వారి సర్టిఫికెట్లను తమ వద్దనే ఉంచుకొని వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బును వెదజల్లుతూ అన్ని వ్యవస్థలను మేనేజ్ చేసే మారుతి కాలేజీ చైర్మన్ ఎస్.ఎల్ కాంతారావు భద్రాచలంలోనే ఏడు భవనాలను సొంతంగా నిర్మించాడని, ఇక్కడ వచ్చే ఆదాయాన్ని వేరేచోట పెట్టుబడి పెడుతూ కోట్లకు పడగలెత్తాడన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ పేదల రక్తం తాగుతున్న డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సింగ్ కాలేజీ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యం ఇదే రీతిన దోపిడీని కొనసాగిస్తూ పేదల జీవితాలతో ఆడుకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## పేద పిల్లల హాజరు శాతాన్ని పెంచడమే తమ ముఖ్య లక్ష్యం

–శాంతి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ సిస్టర్ మహిత



ఆళ్ళపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు మనబడి కార్యక్రమం ద్వారా హాజరు శాతాన్ని పెంచడమే తమ ముఖ్య లక్ష్యమని, మండల కేంద్రంలోని శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, డిఎస్ఎస్ సిస్టర్ మహిత అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక విద్యను ప్రథమంగా పేద పిల్లలకు అతి తక్కువ ఫీజులతో, పాఠశాలలోని మౌలిక సౌకర్యాలతో, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ, నీటి సౌకర్యం, క్రీడా ప్రాంగణం, బహుళ అంతస్తుల భవనాలలోని, తరగతులన్నింటికీ, ఆంగ్లంలో బోధనలు జరిగేందుకు మెరిట్ బిఈడి విద్యను పూర్తి చేసి, ఎంతో అనుభవం కలిగి, విద్యావంతులైన ఉపాధ్యాయ సిబ్బందితో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్దులు ఆంగ్ల భాష పట్ల పెట్టు సాదిస్తే, పై చదువులలో సులభంగా రానిస్తారన్నారు పునీత పౌల్ పేతురు ఆర్సిఎం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అధ్యక్షతన,విద్యార్దులు తల్లిదండ్రులు, సిస్టర్ మహితను పట్టు శాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్, సుపీరియర్ మేరీ శాంతల్, దామరిస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డయాసిస్ జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కర్కపల్లి నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాంబాబు, చిన్నచారి, సులోచన, రుక్మిణి, రాజీ, మంగా, ప్రశాంతి, విజయలక్ష్మి, లలిత, కళావతి, యూత్ సభ్యులు నవీన్, జోజి, శృచిల్, ఉదయ్ జీవన్, అశ్విత తదితరులు పాల్గొన్నారు.ద

## ఇంటర్ బోర్డు నిర్లక్ష్యపు మూల్యాంకనం కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి

**–ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఇంటర్మీడియట్ బోర్డు పర్యవేక్షణ లోపం కారణంగా పలువురు బాగా చదివే విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చాయని, ఇది నిర్లక్ష్యపు మూల్యాంకనం కారణంగానే జరిగిందని , బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు –బి అభిమన్యు ,బి వీరభద్రం తెలిపారు. ఓ విద్యార్థికి లాంగ్వేజ్ సబ్జెక్టులో మొదట 21 మార్కులు వచ్చి ఫెయిల్ అయితే రీవెరిఫికేషన్ కు అప్లై చేసుకోగా 91 మార్కులు వచ్చాయన్నారు. మరో కామర్స్ విద్యార్థి ఆన్లైన్లో పేపర్ డౌన్లోడ్ చేసుకుంటే తొలిసారి 77 మార్కులు వచ్చిన విద్యార్థికి మొదట 97 మార్కులు వేసి మళ్లీ 77 కు మార్చినట్లు పేపర్ లో ఉందన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల మూల్యాంకనం విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు గతంలో అనేక తప్పిదాలు చేసిందని , అనేకసార్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఈ నిర్లక్ష్య వైఖరి కారణంగానే విద్యార్థులు ఆత్మహత్యలకు గురవుతున్నారని దీని పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు వైఫల్యం కారణంగా నిర్లక్ష్యంగా ప్రశ్నాపత్రాలు మూల్యాంకనం చేయడం ద్వారా నష్టపోయిన విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేసారు. తన మార్కుల పట్ల ఏ విద్యార్థి సందేహం వ్యక్తం చేస్తూ రీవెరిఫికేషన్ కోరినా అటువంటి విద్యార్థులకు ఉచితంగా తిరిగి వాల్యూయేషన్ చేయాలన్నారు. నిర్లక్ష్యంగా ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల స్క్రుటినీ చేసిన వారిని గుర్తించి, లెక్చరర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి, తిరిగి భవిష్యత్తులో స్పాట్ వాల్యూయేషన్ కు అవకాశం లేకుండా అనర్హులుగా ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. భవిష్యత్తులో నిర్లక్ష్యపు మూల్యాంకనం జరగకుండా ఇంటర్ బోర్డు సరియైన చర్యలు తీసుకోవాలని , విద్యార్థులను ఆత్మహత్యల నుండి కాపాడాలని కోరుతున్నామన్నారు.



# సత్తుపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆళ్ళకుంట

– అభినందించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
జాతీయ బిసి సంక్షేమ సంఘం సత్తుపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కల్లూరు పట్టణానికి చెందిన ఆళ్ళకుంట వెంకట నరసింహారావుని నియమిస్తూ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆదివారం నియామక పత్రాన్ని శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందజేశారు. ఆళ్ళకుంట వెంకట నరసింహారావు గతంలో జిల్లా వడ్డెర సంఘం లో క్రియాశీలక నాయకుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళకుంట మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతల్ని అప్పిగించినందుకు ఆ సంఘం లిజిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నేటి నుంచి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీ కులాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన బోయిన పుల్లారావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆళకుంటను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ లు ప్రత్యేకంగా అభినందించారు. పలువురు హర్షంఆళకుంట నియామకం పట్ల భాగం ప్రభాకర్, పసుమర్తి చందర్రావు, అంబర్తి నగేష్ హర్షం వ్యక్తం చేశారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని తిరుమల గూడెం తండా గ్రామంలో విజయ్, నవ్య రిసెప్షన్ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవ్ రెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,రాంబాబు,కలేటి వీరయ్య, ఎన్ఎస్యు మండల అధ్యక్షుడు హర్ష,బసు, కాళిదాస్,గొల్లపల్లి నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత గంజాయి పట్టివేత .

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గోలియాతండ, సేవాలాల్ దేవాలయం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో నిషేదిత గంజాయి దొరికినట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. టేకులపల్లి ఎస్.ఐ. సైదా రాహుప్ కథనం ప్రకారం. బెలినో కార్ నెంబర్ టీ ఎస్ 27 జీ 5510 తనిఖీ చేయగా దాంట్లో గంజాయి సుమారు 4 కిల్లోల గంజాయి ఉన్నట్లు తెలిపారు. దాని విలువ సుమారు రూ 1 లక్ష ఉంటుందన్నారు. తురుగొండ కార్తీక్ సన్ అఫ్ యాకుబ్, బిగుల్లా వంశీ కృష్ణ సన్ అఫ్ దుర్గేష్ ఇద్దరు దొంకరాయి నుంచి కొత్తగూడెం మీదుగా జనగాం వెళ్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.



# హర్సింగ్ నాయక్ తప్పుడు ప్రచారం మానుకో

**- డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు.**
**- ఇప్పటికే నీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు !.**
**- ఒంటెద్దు పోకడలతో టిఆర్ఎస్ పార్టీని, క్యాడర్ ను నాశనం చేసావు .**
**-ఇలాగే వ్యవహరిస్తే ఇల్లందులోటిఆర్ఎస్ పార్టీకి మనగడ అసాధ్యం.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అసెంబ్లీ ఎన్నికలలో పంచమని డబ్బులు ఇచ్చానని వాటిని జనగం కోటేశ్వరరావు స్వాహా చేశాడని తప్పు ప్రచారం చేయడం మానుకోవాలని డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు ఇల్లందు వవ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హర్సింగ్ నాయక్ ను హెచ్చరించారు. ఆదివారం ఒక ప్రకటనలో కోటేశ్వరరావు మాట్లాడుతూ రూ 25 లక్షలు ఇచ్చానని పెద్దమ్మ గుడి తల్లి దగ్గర పుట్టిన బిడ్డని ఎత్తుకొని ప్రమాణం చేయగలవా అందుకు నేను సైతం సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఒంటెద్దు పోకడలతో అహంకారం, అహంభావంతో కేడర్ పట్ల నిర్లక్ష్యం తొ పార్టీని అత హ్ పాతాళలోనికి నెట్టేసాదని ఆయన తెలిపారు. ఇప్పటికే ఇల్లందు నియోజకవర్గంలో బలంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని, క్యాడర్ ను నాశనం చేసి దిక్కులేని పార్టీగా టిఆర్ఎస్ పార్టీ నేడు నెలకొంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మాణిక్యారం గ్రామమువచ్చిన హరి సింగ్ నాయక్ తన క్యాడర్ తో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరాడని తనపై తప్పుడు ఆరోపణలు చేయడం కాదని వాటిని నిరూపించాలన్నారు. తప్పుడు మాటలు, తప్పుడు వ్యవహారాలు చేయడం ఇకనైనా మాని ఒక నాయకుడిగా ఉండడానికి ప్రయత్నించాలని హితవు పలికారు.సుమారు 40 సంవత్సరాలు ఒక విప్లవ పార్టీలో అవినీతికి, అశ్రిత పక్షపాతానికి, బంధు ప్రీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన, ప్రజల కొరకు ఒక విప్లవ పార్టీ చేస్తున్నటువంటి పోరాటాలలో భాగం పంచుకొని తన వంతు బాధ్యతగా పనిచేశానని పేర్కొన్నారు. హరిసింగ్ నాయక్ తెలుగుదేశం పార్టీలో ఉండగా అనాడు రెబల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి డబ్బులు ఇవ్వగానే పోటీకి దింపిన వారికి కూడా చెప్పకుండా పోటీ నుండి విరమించుకుని కనపడకుండా పోయిన నీవా నాపై ఆరోపణలు చేసేదని ఎద్దవా చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 60 వేల సభ్యత్వం ఉండేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు సుమారు రెండువేల కోట్ల రూపాయల వరకు చేసిందని, అయినా హరి సింగ్ వ్యవహరించిన బుద్ధి మూలంగా గెలిచే అసెంబ్లీ సీటును ఓడిపోవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.చైర్మన్ పదవి మారిస్తే రెండు కోట్లు వస్తాయని తుచ్చ బుద్ధితో భేరసారాలు పెట్టింది మీరు కాదా! ఒకసారి చైర్మన్ డీవీ వైపు, మరొకసారి కౌన్సిలర్ వైపు కొమ్ము కాస్తూ పార్టీ పతనానికి కారణభూతమైంది మీరు కాదా!అని ప్రశ్నించారు. నిన్ను అడిగేవాడు లేడని నీ ఇష్టారాజ్యంగా ఐదు సంవత్సరాలు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా నీ వ్యవహారం నడిచిందని ,ఎమ్మెల్యే గా ఐదేళ్ల పాటు మీ వసూళ్ళ చిట్టా నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. తప్పుడు మాటలు, తప్పుడు ఆరోపణలు చేసే ముందు కనీస నైతికత, మానవత్వం ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు పద్ధతులను అనుసరిస్తే ఇంకా తగిన బుద్ధి చెప్తారు అనేది గుర్తుంచుకోమని హెచ్చరించారు.

## కారు-ద్విచక్రవాహనం ఢీ...

- ఇద్దరు మృతి





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -బంధువుల ఇంట్లో కర్మలకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యుఒడికి చేరగా మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పినపాక పట్టీనగర్ గ్రామంలోని కిన్నెరసాని బ్రిడ్జి వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగింది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలం గుడిపాడుకు చెందిన శెట్టిపల్లి నర్సింహారావు(18) తన స్నేహితుడు కణితి హర్షవర్ధన్తో కలిసి ద్విచక్రవాహనంపై మండలంలోని కృష్ణసాగర్లో బంధువుల ఇంటి వద్ద జరిగిన కర్మలకు హాజరయ్యారు. కర్మల అనంతరం తిరిగి ద్విచక్రవాహనంపై గుడిపాడు స్వగ్రామానికి వెళుతుండగా పినపాక పట్టీనగర్లోని కిన్నెరసాని బ్రిడ్జికి చేరుకోగానే పాల్వంచ వైపు నుంచి భద్రాచలం వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న శెట్టిపల్లి నర్సింహారావు అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా స్నేహితుడు హర్షవర్ధన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన హర్షవర్ధన్ను స్థానికుల సహాయంతో పాల్వంచ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుంచి కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై సుమన్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మకు జ్యోతిష్య కేసరి అవార్డు

**-మాజీ స్పీకర్ మధుసూదనా చారి చేతులు మీదగా అందచేత..**
**-విజయ మారుతి శర్మ జ్యోతిష్య ప్రతిభను ప్రశంసించిన మాజీ స్పీకర్**

దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్ ) - ప్రజాసేవలో ముందుండి.. ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది ప్రజల ఆదరణను చోరుగోని ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న పట్టణ వేద పండితులు, బ్రహ్మశ్రీ, దైవజ్ఞ శ్రీ శ్రీ కామవరపు విజయ మారుతీ శర్మకు హైదరాబాద్ కూకట్ పల్లిలోని ఉన్న సూర్యచంద్ర కల్చరల్, సేవా సంస్థ వారు భరత్ వికాస్ ఆడిటరియంలో తెలంగాణ రాష్ట్ర ప్రధమ స్పీకర్, ఉద్యమ నేత, మధుసూదనా చారి, సుప్రీంకోర్టు న్యాయవాది, ఉద్యమ నేత, మధు చేతుల మీదుగా ఆదివారం జ్యోతిష్య కేసరి జాతీయ అవార్డు ను దమ్మపేట పట్టణ ముద్దుబిడ్డ డాక్టర్ కామవరపు విజయ మారుతి శర్మ అందుకున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అతిరథ మహారథుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డును అందించిన అనంతరం వక్తలు మాజీ స్పీకర్ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, కవులు జ్యోతిష్యులు, వేద పండితుల పాత్ర కీలకం అయిందని అన్నారు.ఈ క్రమంలోనే మాలాంటి రాజకీయ నాయకులకు తమరి వంటి జ్యోతిష్యులను, సిద్ధాంతులను సత్కరించినప్పుడే నిజమైన ఆనందం కలుగుతుందని ఆధ్యాత్మికంలో




భగవంతుని స్మరణలో నిత్యం జీవనం సాగిస్తున్న తమరి వంటి వారిని సత్కరించటం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.ఈ దిశలోనే అవార్డులు అందజేసే కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసినటువంటి చిన్నారులను మాజీ స్పీకర్ మధుసూదనా చారి, వేద పండితులు విజయ మారుతి శర్మను చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేయాలని కోరగా సంస్కృత భాషలో ప్రావీణ్యులైనటువంటి విజయ మారుతి శర్మ చిన్నారులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి కార్యక్రమంలో పాల్గొన్న పెద్దల అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి బూరుగుల మధుసూదన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ పద్మాచారి, వేద ధార్మిక సేవా సంస్థ బాధ్యులు. కొండపాక కృష్ణమాచారి, సోషల్ ఆక్టివిటీస్ నాయకులు,డాక్టర్ వీర భోగ వసంత రాయులు, సూర్యచంద్ర సంస్థ అధ్యక్షులు,మోహనచంద్ర, సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కుటుంబ సభ్యునికి అండగా నిలిచిన వాలబోయిన



**సూర్య ప్రతినిధి ఖమ్మం** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆశీస్సులతో స్థానిక 58 వ డివిజన్లో బీసీ కాలనీ నందు నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న షేక్ కరీంషాకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగినది. మానవతా దృక్పథంతో ఆలోచించి కార్యకర్తకు అండగా నిలిచి ఆదివారం వారి నివాసం కి వెళ్లి కార్యకర్త యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన 58 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని, సిపిఐ నాయకులు బోడ వీరన్న, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు గోపి, కూచిపూడి శ్రీనివాసరావు, మామిడాల బేబీ, పాలడుగు నాగేశ్వరరావు, బోడ రమేష్ తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్ర అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే 26 : మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మునిగంటి బాబు ,నాగ స్వర్ణ ల కుమార్తెలు చిరంజీవి దుర్గ శరణ్య, చిరంజీవి నేహా, చిరంజీవి ఉష శ్రీ ,ల నూతన వస్త్ర అలంకరణ వేడుకలో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ లు పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వాధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్రరావు, లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇల్లందు పట్టబద్రుల ఓట్లు ఎవరికో...??

**-ప్రధాన పోటీ కాంగ్రెస్.. టీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే**
**-తృతీయ స్థానంలో భారతీయ జనతా పార్టీ**
**-నోట్లు తీసుకున్నా... ఓట్లు మాత్రం పట్టభద్రుల క్షేమం కోరేవారికే**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-నేడే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు. గత నెల రోజులుగా కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించినప్పటికీ గ్రాడ్యుయేట్స్ ఓటర్లలో మాత్రం తమ గోడును పట్టించుకునే వారికే వేయాలని నిర్ణయించుకున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థుల్లో ఎవరు తమ బాధలను ఆలకిస్తారా అని ఆలోచన చేసి ఇప్పటికే తమ ఓటును ఎవరికి వేయాలో నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రంగంలోకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విషయానికొస్తే తొలుత ఒక న్యూస్ ఛానల్ లో తీన్మార్ వార్తలు చదివారు. దీంతో ఆయన తీన్మార్ మల్లన్న గా ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రజలకు సుపరిచితుడయ్యారు. అక్కడనుండి బయటకు వచ్చి తాను ఒక సొంత ఛానల్ ఏర్పాటు చేసుకున్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా మల్లన్న కాంగ్రెస్ పార్టీ లో తిరుగుతూ మొన్నటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్, ఇతర మంత్రులపై అనేక వార్తలు చేశారు. రాష్ట్రంలో పేద ప్రజలపై జరుగుతున్న దాడులను, అదేవిధంగా భూకబ్జాలను ఆయన ఛానల్లో బహిర్గతం చేసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్న పై సుమారు 70 కేసులు నమోదు కూడా అయినాయని తెలుస్తుంది. అయితే ఈ కేసులు తన కుటుంబం కోసం చేసినవి కావని, దగాపడ్డ ప్రజల కోసమే తాను వార్తలు చేయగా అక్రమంగా బనయించారంటూ మల్లన్న ఆరోపణలు కూడా







చేశారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ విషయానికి వస్తే గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆయన టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చి ఈసారి జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. రాకేష్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో జన్మించి టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించారు. అనంతరం బిట్స్ పిలానీ లో సీట్ సంపాదించి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ పొందారు. అనంతరం విదేశాల్లో కొంతకాలం పాటు ఉద్యోగం చేసి తిరిగి మాతృదేశానికి వచ్చారు. ప్రజాసేవ చేయాలన్న దృక్పథంతో రాకేష్ రెడ్డి రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. ప్రస్తుతం పోటీలో ఉండటంతో పార్టీ అధిష్టాన వర్గం రాకేష్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. తన ప్రత్యర్థి వర్గంపై ఆరోపణలు చేస్తూ తమ విధానాలను ఓటర్లకు చెప్పుకుంటున్నారు. తీన్మార్ మల్లన్న పై ఉన్న కేసులు ఉన్నాయని, ఆయన నోటి దురుసు తో అనేక మందిని బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆరోపణలు చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విషయానికొస్తే ఆయనపై ఎలాంటి ఆరోపణలు లేనప్పటికీ గత ఎన్నికల్లో కూడా పోటీ చేసి పరాజితులయ్యారు. దేశంలో మోడీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను గ్రాడ్యుయేట్లకు వివరిస్తున్నారు. ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం ఇటీవల మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఇల్లందు ప్రాంతానికి వచ్చి ప్రచారం చేసి వెళ్లారు.

# సింగరేణికి రూ 26వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

**-హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమద్ డిమాండ్**



కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - ఈ పంచవర్ష ప్రణాళికను మనకు రావాల్సిన రూ 26,వేల కోట్ల బకాయిలును వసూలు చేసి అమలు చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమద్ డిమాండ్ చేశారు. ఇటీవల సింగరేణి సంస్థ డైరెక్టర్లకు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ లోని ప్రజానీకానికి ఉన్న ఒకే ఒక ఉపాధి కల్పన సంస్థ సింగరేణి సంస్థ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు సంస్థలో ఉద్యోగులు 62వేల మంది ఉండగా నేడు 39వేలకు తగ్గినా ఉత్పాదక సామర్థ్యాన్ని 470% పెంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పవృక్షంగా మారి ఈ దశాబ్ద కాలంలో సుమారుగా రూ 60వేల కోట్లను పంపడం జరిగిందన్నారు. ఈ విషయమై హెచ్ఎంఎస్ 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కోసం ఈ కోల్ బెల్ట్ ఏరియాలో ఎంత మంది నిరుద్యోగులకు సింగరేణి సంస్థలో ఉపాధి కల్పన చేస్తోందో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సంస్థ ఉద్యోగి సంస్థ లోని కొన్ని సెక్షన్ ల వారి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన లోని అంశాలను పరిశీలించి ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవలసిన సమయంలో ఈ సంఘటనను స్వయంగా సంస్థ డైరెక్టర్ లు ముగ్గురూ కలిసి సింగరేణి పంచవర్ష ప్రణాళిక అంటూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం కేవలం కిరీటి ఆత్మహత్య చేసుకున్న సంఘటనను స్వయంగా దారి మల్లించే ప్రయత్నం తప్ప వేరే కాదన్నారు. అధికారులు,కార్మికులు వేరు కాదు అని గత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుని ఒప్పించి ఎంప్లాయిస్ ఆఫ్ ది కంపెనీ అని జిఓ ల లో మార్పులు చేర్పులు చేసి రూ 10 లక్షల ఇంటి రుణం వడ్డీ మాఫీ చేసుకొని ప్రతీ ఒక్కరూ సంవత్సరం కు రూ 50వేలు పొందుచూన్న అంశం పరిశీలించే లాభమే కాదు కష్టం వచ్చినా మనం అందరం కలిసికట్టుగా ఎదుర్కో వాలి అని మరే ఇతర కార్మిక సంఘాల నుండి స్పందన కరువై న హెచ్ఎంఎస్ భాద్యత గా ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ విషయంలో యాజమాన్యం తీసుకొనే చర్యల కోసం హెచ్ఎంఎస్ ఎదురు చూస్తున్నదన్నారు. పంచవర్ష ప్రణాళికలతో సంస్థ ఒక ప్రభుత్వ రంగ సంస్థలా కాకుండా కార్పొరేట్ సంస్థ లా ఆలోచించడం సరైంది కాదన్నారు. తెలంగాణ లోని ప్రజానీకానికి ఉన్న ఒకే ఒక ఉపాధి కల్పన సంస్థ సింగరేణి సంస్థనైని ప్రాజెక్టు సింగరేణి సంస్థకు మణిహారం అన్నారు. సంవత్సరానికి 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉన్నది అని దశాబ్ద కాలంగా చెపుతున్నారు. నేడు ఈ ప్రాజెక్టు మణి హారం కాకుండా సంస్థ మనీని హరించే తెల్ల ఏనుగు లా సంస్థకు భారంగా మారింది అనేది యదార్థం అన్నారు.

# సింగరేణిలో ఫిట్టర్ ఎలక్ట్రిషన్ ఉద్యోగాలను ఐటిఐ చేసిన వారితోనే భర్తీ చేయాలి

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం**

కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణిలో ఫిట్టర్ ఎలక్ట్రిషన్ ఉద్యోగాలను ఐటిఐ చేసి అప్రెంటిస్ చేసిన వారితోనే ఉద్యోగాలు భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ విధానం ఉందని దీనిని సింగరేణిలో కూడా అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ముందు ఆదివారం నిరుద్యోగులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రైల్వే, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగానికి తగ్గ క్వాలిఫికేషన్ ఉన్నవారు మాత్రమే అప్లై చేయాలని ఉన్నత చదువులు చదివి కిందిస్థాయి ఉద్యోగాలు చేస్తామంటే అనర్హులుగా ప్రకటిస్తున్నారని తెలిపారు. ఓన్లీ ఐటిఐ చేసి అప్రెంటిస్ చేసిన వాళ్ళు మాత్రమే ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులకు అర్హులని నోటిఫికేషన్లో ఖచ్చితంగా మెన్షన్ చేస్తున్నారని అలా సింగరేణి ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లో మెన్షన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఒకవేళ వాళ్లు ఉన్నత చదువులు చదివి సర్టిఫికెట్లు పెట్టకపోయినా భవిష్యత్తులో సింగరేణి అలాంటి అభ్యర్థులపై చర్యలు ఉంటాయని ముందే నోటిఫికేషన్లో తెలియపరచాలని కోరారు.



# వైభవంగా కట్టమైసమ్మ జాతర

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని సారపాకలోని సుందరయ్యనగర్లో కొలువైన కట్ట మైసమ్మ ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు గోనె దారుగా, సానికొమ్ము శంకర్రెడ్డి, ఆలయకమిటీ బాధ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు వచ్చిన భక్తులు మేళతాళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి నేవేద్యం అందించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సుందరయ్యకాలనీ ప్రజలతో పాటు చుట్టుపక్కల భక్తులు పెద్దసంఖ్యలో జాతరకు హాజరుకావడంతో ఆలయకమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం కమిటీ నిర్వాహకులకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయకమిటీ



# చిన్నారులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ , సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి.ఆర్.ఓ. విజయ్ కుమార్తె,కుమారుడు గ్రీష్మా,మోక్షిత్ నూతన వస్త్రాల%శీ%కరణ మహోత్సవ వేడుకకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయి చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట సీనియర్ జర్నలిస్ట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెలుగు స్టాఫర్ రాజేందర్, తదితరులు ఉన్నారు.

# నిషేదిత గంజాయి పట్టివేత .

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని గోలియాతండ, సేవాలాల్ దేవాలయం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో నిషేదిత గంజాయి దొరికినట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. టేకులపల్లి ఎస్.ఐ. సైదా రాహుప్ కథనం ప్రకారం. బెలినో కార్ నెంబర్ టీ ఎస్ 27 జీ 5510 తనిఖీ చేయగా దాంట్లో గంజాయి సుమారు 4 కిల్లోల గంజాయి ఉన్నట్లు తెలిపారు. దాని విలువ సుమారు రూ 1 లక్ష ఉంటుందన్నారు. తురుగొండ కార్తీక్ సన్ ఆఫ్ యాకుబ్, బిగుల్లా వంశీ కృష్ణ సన్ ఆఫ్ దుర్గేష్ ఇద్దరు డొంకరాయి నుంచి కొత్తగూడెం మీదుగా జనగాం వెళ్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

